సాక్షి

# టీసీఐ లాభం క్షీణత

## క్యూ2లో రూ. 72.34 కోట్లు



**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2022–23) రెండో త్రైమాసికంలో సమీకృత సప్లై చైన్, లాజిస్టిక్ సేవల దిగ్గజం ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(టీసీఐ) ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం స్వల్పంగా 4 శాతం క్షీణించి రూ. 72.34 కోట్లను తాకింది. గతేడాది(2021–22) ఇదే కాలంలో రూ. 75.41 కోట్లు ఆర్జించింది. నిర్వహణ లాభం(ఇబిటా) సైతం దాదాపు 4 శాతం నీరసించి రూ. 103.33 కోట్లకు పరిమితమైంది. గత క్యూ2లో రూ. 107.43 కోట్ల ఇబిటా సాధించింది. అయితే నికర అమ్మకాలు మాత్రం 13 శాతం ఎగసి రూ. 932 కోట్లను అధిగమించాయి. గత క్యూ2లో రూ. 825 కోట్ల టర్నోవర్ సాధించింది.

**ఫలితాల నేపథ్యంలో టీసీఐ షేరు ఎన్ఎస్ఈలో దాదాపు 3 శాతం క్షీణించి రూ. 695 వద్ద ముగిసింది.**